


స్టార్ త్రినేత్రం

PRGI NO: TGTEL/25/A0438

అనుక్షణం అక్షరసత్యం

తెలుగు దినపత్రిక



వరంగల్	సంపుటి : 02	సంచిక : 101	ఎడిటర్ : డి.శివకృష్ణ	బుధవారం	28-10-2026	పేజీలు : 04	వెల : 2/-
WARANGAL	VOL : 02	ISSUE : 101	EDITOR : D.SHIVAKRISHNA	WEDNESDAY	28-10-2026	PAGES : 04	PRICE : 2/-

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, & TG All Districts

తెలంగాణకు పెట్టుబడులపై ఫోకస్..

గ్లోబల్ సమ్మిట్‌తో రేవంత్ సర్కార్ భారీ ప్లాన్!

స్టార్ త్రినేత్రం,హైదరాబాద్ :

రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ -2026ను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించనుంది. ఇందులో భాగంగానే ఈ సమ్మిట్‌కు భారీ ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. ఈ సమ్మిట్‌కు 550కు పైగా దేశీయ, అంతర్జాతీయ దిగ్గజ సంస్థలకు ఆహ్వానాలను అందించారు. అక్టోబరు 29వ తేదీన న్యూఢిల్లీలో గ్లోబల్ సమ్మిట్ కర్టెన్ రైజర్ జరగనుంది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారు. వివిధ దేశాల రాయబారులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలకు తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానించనున్నారు.తెలంగాణకు భారీ పెట్టుబడులే లక్ష్యంగా గ్లోబల్ సమ్మిట్‌ను రేవంత్ సర్కార్ నిర్వహించనుంది. ప్రధాన సమ్మిట్‌కు 1,500కు పైగా కంపెనీలు, సంస్థల ప్రతినిధులకు ఆహ్వానాలను అందించనున్నారు. ఇప్పటికే చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ రోడ్‌షోలు నిర్వహించిన విషయం తెలిసిందే. రక్షణ, ఏరోస్పేస్ రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. రక్షా ఎక్స్‌పోలో పాల్గొనేందుకు వందకు పైగా కంపెనీలు, సంస్థలకు ఆహ్వానాలను అందించనున్నారు. ఫ్యూచర్ సిటీలో 25 సెక్టార్లుగా ప్రధాన



సమ్మిట్ వేదికను విభజించారు. ప్లీనరీలు, సెమినార్లు, చర్చలు, ఒప్పందాల కార్యక్రమాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అంతర్జాతీయ ప్రతినిధుల కోసం రవాణా, వసతి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ప్రతినిధికి సమన్వయ బాధ్యతల కోసం సీనియర్ అధికారిని నోడల్ అధికారిగా నియమించనున్నారు. ఈ ఏర్పాట్లన్నీ నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వ సీఎస్ సంజయ్ జాజు ఆదేశాలు జారీ చేశారు. యువతకు విస్తృత ఉపాధి అవకాశాల కల్పనే ఈ సమ్మిట్ ప్రధాన లక్ష్యమని సీఎస్ సంజయ్ జాజు పేర్కొన్నారు.

కాలుష్యం సమస్య పరిష్కారమయ్యే వరకు

వదిలిపెట్టే ప్రసక్తే లేదు

ఎంపీ ఈటల రాజేందర్

స్టార్ త్రినేత్రం, ఘట్కేసర్ :

జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వ్యర్థాల నుంచి వెలువడే కాలుష్యం సమస్యకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపే వరకు వదిలిపెట్టేది లేదని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. మంగళవారం జవహర్ నగర్ జన సంకల్ప యాత్ర లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, ఎదులాబాద్ పెద్ద చెరువును ఈటల రాజేందర్ సందర్శించారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వ్యర్థాల వల్ల ఎదులాబాద్ పెద్ద చెరువు కలుషితమై, మత్స్య సంపద



పూర్తిగా నాశనమైందని మత్స్యకారులు తమ గోడును ఆయన ముందు వెళ్లబోసుకున్నారు. ఎంపీ ఈటల పాదయాత్రకు తండోపతండాలుగా ప్రజలు హాజరై నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల మీడియాతో మాట్లాడుతూ... (మిగతా 2లో..)

టోల్ ఛార్జీల భారం నుంచి బిగ్ రిలీఫ్..

స్థానికులకు కేంద్రం అదిరిపోయే ఆఫర్



స్టార్ త్రినేత్రం,హైదరాబాద్ :

జాతీయ రహదారులపై నిత్యం ప్రయాణించే వాహనదారులకు కేంద్ర రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ శుభవార్త చెప్పింది. ఫాస్టాగ్ యానువల్ పాస్ విధానంలో కీలక మార్పులు చేస్తూ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. టోల్ ప్లాజాల సమీపంలో నివసించే స్థానిక ప్రజలకు తక్కువ ధరకే వార్షిక పాస్ అందించేలా కొత్త నిబంధనలను అమల్లోకి తెచ్చింది. ఈ మేరకు జాతీయ రహదారి ఫీజు నిర్ధారణ, సేకరణ నిబంధనలకు సంబంధించి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ కొత్త నిబంధనలు నవంబర్ 1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. (మిగతా 2లో..)

కేటీఆర్, హరీశ్ రావు భ్రమల్లో ఉన్నారు..

బీజేపీ పనైపోయింది: మహేశ్ కుమార్ గౌడ్



స్టార్ త్రినేత్రం, హైదరాబాద్ :

కేటీఆర్, హరీశ్ రావు భ్రమలో ఉన్నారని వారు గ్రౌండ్ రియాలిటి తెలుసుకోవడం లేదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. మా టార్గెట్ వచ్చే ఎన్నికల్లో వంద సీట్లు సాధించడమేనని ధీమా వ్యక్తం చేశారు. అన్ని సమస్యలకు నవంబర్‌లో పరిష్కారం దొరుకుతుందని, నవంబర్ అయ్యాక డైరెక్ట్ ఎన్నికలే మా టార్గెట్ అని చెప్పారు. మంగళవారం హైదరాబాద్ లో మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన.. మా ముఖ్యమంత్రి మాకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారని.. మాకు ఉన్నంత కోఆర్డినేషన్ దేశంలో ఎక్కడా లేదన్నారు.

బీజేపీ పనైపోయింది:

తెలంగాణ రాష్ట్రంలో ఇప్పట్లో బీజేపీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని, బీజేపీ పని అయిపోయిందన్నారు. బీజేపీకి ఇప్పుడున్న 8 ఎంపీ సీట్లలో రెండు వస్తే ఎక్కువ అని, 8 మంది ఎమ్మెల్యేలలో ఒక్కరూ గెలువరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే అని ధీమావ్యక్తం చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్‌లో 40 శాతం సీట్లు మాకే వస్తాయన్నారు. ఎల్ నినోపై హరీశ్ రావు పిచ్చిగా మాట్లాడుతున్నారని దేశమంతా ఈ ప్రభావం ఉందన్నారు. ఎమ్మెల్యేలు గ్రౌండ్‌లో యాక్టీవ్ అయ్యారని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యలను తానూ చూశానన్నారు. (మిగతా 2లో..)

NPPA పూర్తిగా పనికిరాని సంస్థగా కనిపిస్తోంది : సుప్రీంకోర్టు



ఢిల్లీ:

దేశంలో ప్రాణాంతక వ్యాధులకు వాడే ఔషధాల ధరలు, ట్రేడ్ మార్జిన్లపై సుప్రీంకోర్టు అత్యంత కీలకమైన వ్యాఖ్యలు చేసింది. నియంత్రణ సంస్థ అయిన నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ పాత్రపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే సామాన్యులపై అదనపు భారం పడుతోందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ విచారణ సందర్భంగా ఔషధ తయారీదారులు విక్రేతలకు ఇచ్చే ధరకు, రోగుల వద్ద వసూలు చేసే గరిష్ఠ రిటైల్ ధరకు మధ్య ఉన్న భారీ వ్యత్యాసాన్ని సుప్రీంకోర్టు ఎత్తిచూపింది.రీటైలర్లకు కేవలం రూ.2,700కి దొరికే క్యాన్సర్ మందును రోగులకు ఎంఆర్‌పీ పేరుతో రూ.27,000కి విక్రయిస్తుండటాన్ని "పగటిపూట జరుగుతున్న దోపిడీ"గా అభివర్ణించింది. (మిగతా 2లో..)

తెలంగాణలో 1.90 లక్షల మంది మహిళలకు కుట్టు మిషన్లు: పొన్నం ప్రభాకర్



స్టార్ త్రినేత్రం,హైదరాబాద్ :

బీసీ సంక్షేమ శాఖ, విద్యా నిధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. బీసీ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. 38 బీసీ ఆత్మగౌరవ భవనాల జీవోల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. డిసెంబర్ 9న మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీకి కార్యాచరణ చేపట్టాలని, (మిగతా 2లో..)

ఓటరు ఫారం-6లో మార్పుల వివాదం..

సుప్రీంకోర్టులో విచారణ వాయిదా



ఢిల్లీ:

ఓటరు నమోదు కోసం ఉపయోగించే ఫారం-6లో మార్పులు చేశారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఫారం-6లో మార్పులకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చినట్లు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రెస్‌నోట్ విడుదల చేయడంపై పిటిషనర్ల తరఫు న్యాయవాదులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కోర్టు అలాంటి ఉత్తర్వులేవీ ఇవ్వలేదని గతంలో స్పష్టం చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తామని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ విచారణ సందర్భంగా పేర్కొన్నారు. ఫారం-6లో మార్పులపై దాఖలైన పిటిషన్‌తో పాటు, ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఏకపక్ష నిర్ణయాల ఆరోపణలకు సంబంధించిన పిటిషన్లపైనా ధర్మాసనం విచారణ చేపట్టింది.

ఫారం-6లో ట్యాంపరింగ్ జరిగిందని ఆరోపణలు:

ఫారం-6లో మార్పులు చేసినట్లు ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై సీనియర్ అడ్వకేట్లు మేనకా గురుస్వామి, అభిషేక్ మను సింఘ్వీ తమ వాదనలు వినిపించారు. (మిగతా 2లో..)

డిజిటల్ డేటా యాక్ట్‌పై 'సుప్రీం' విచారణ..

కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ

ఢిల్లీ:



డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టంలోని నిబంధనలు పత్రికా స్వేచ్ఛను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని, ఈ చట్టం ఇలాగే కొనసాగితే దేశంలో న్యూస్ రూమ్స్ మూతపడే పరిస్థితి వస్తుందని ప్రముఖ మీడియా సంస్థల డిజిటల్ విభాగాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ మేరకు డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్ తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇందులో ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ది హిందూ, ఇండియా టుడే, టైమ్స్ గ్రూప్, జీ, ఎన్డీటీవీ, నెట్‌వర్క్ 18 వంటి 21 ప్రముఖ వార్తా సంస్థల డిజిటల్ విభాగాలు సభ్యులుగా ఉన్న 'ఐచీఎూ' ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. డీపీడీపీ చట్టంలోని సెక్షన్లు వివిధ సెక్షన్లతో పాటు డీపీడీపీ రూల్స్, 2025లోని పలు నిబంధనలను రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించాలని పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయయూర్తి జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. (మిగతా 2లో..)

స్టార్ త్రినేత్రం
PRGI NO: TGTEL/2026/A0438
అనుక్షణం అక్షరసత్యం తెలుగు దినపత్రిక

టోల్ ఛార్జీల భారం నుంచి బిగ్ రిలీఫ్..

(మొదటిపేజీ తరువాయి)

లోకల్ పాస్‌లతో వెసులుబాటు..

కమర్షియల్ ప్రయోజనాల కోసం రిజిస్టర్ అయి, ఫాస్టాగ్ కలిగి ఉన్న వాహనాల యజమానులు తమ స్థానిక ప్రాంతాల్లోని టోల్ ప్లాజాల వద్ద రాయితీ పాస్‌లను పొందేందుకు అర్హులు అవుతారు. టోల్ ప్లాజాకు దాదాపు 20 కి.మీ దూరం లోపు నివసించే స్థానిక వాహనదారులకు ఈ నిబంధన వర్తిస్తుంది. టోల్ ప్లాజా ఏదైనా మున్సిపాలిటీ, స్థానిక పట్టణ ప్రాంత పరిధికి బయట ఉంటే, ఏడాదికి రూ.1,500 చెల్లించి స్థానిక పాస్ పొందవచ్చు. ఒకవేళ టోల్ ప్లాజా మున్సిపాలిటీ, స్థానిక పట్టణ ప్రాంత పరిధి లోపల ఉంటే ఏడాదికి రూ.3 వేల ఫీజును నిర్ణయించారు. ఈ రేట్లను ప్రతి సంవత్సరం ఏప్రిల్ 1న కేంద్ర ప్రభుత్వం సవరించే అవకాశం ఉంటుంది. అయితే, ఓపెన్ టోల్ సిస్టమ్ కాకుండా 'క్లోజ్డ్ యూజర్ ఫీ కలెక్షన్ సిస్టమ్' ఉన్న హైవేలు, ఆల్టర్‌నేట్ సర్వీసు రోడ్లు అందుబాటులో ఉన్న మార్గాలకు లోకల్ రాయితీ పాస్‌లు వర్తించవు. ఈ కొత్త మార్పుల ద్వారా టోల్ ప్లాజాల చుట్టూ తిరిగే స్థానిక వాహనదారులకు ప్రయాణ ఖర్చులు భారీగా తగ్గే అవకాశం ఉంది.

తెలంగాణలో 1.90 లక్షల మంది మహిళలకు కుట్టు మిషన్లు: పొన్నం ప్రభాకర్

(మొదటిపేజీ తరువాయి)

కుట్టు మిషన్ల పథకానికి 4.80 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. 1.90 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూర్చేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.తెలంగాణలోని 327 గురుకులాల్లో 26 పాఠశాలలకే సొంత భవనాలు ఉన్నాయని, మిగిలిన 301 గురుకులాలకు సొంత భవనాల నిర్మాణంపై దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. గురుకులాలకు అవసరమైన స్థలాల సేకరణను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. బీసీ స్టడీ సర్కిళ్లలో సంస్కరణలు, ఉద్యోగాలే లక్ష్యంగా నాణ్యమైన శిక్షణ అందించాలన్నారు. బీసీలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంచేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. బీసీ వితంతువులు, ఒంటరి మహిళలకు నైపుణ్య శిక్షణపై ప్రత్యేక కమిటీని నియమించాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఆధునిక ధోబీఘాట్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ఆదేశాలు జారీ చేశారు.

డిజిటల్ డేటా యాక్ట్‌పై 'సుప్రీం' విచారణ..

(మొదటిపేజీ తరువాయి)

న్యూస్ రూమ్స్ మూతపడుతాయి..

అయితే, పిటిషనర్ల తరఫున సీనియర్ అడ్వొకేట్ మాధవి దివాన్ తన వాదనలు వినిపిస్తూ.. డీపీడీపీ చట్టంలో జర్నలిజం కార్యకలాపాలకు ఎలాంటి ప్రత్యేక మినహాయింపు ఇవ్వలేదని తెలిపారు. వార్తలు అంటేనే ఎప్పటికప్పుడు కొత్తగా ఉండే సమాచారమని అన్నారు. ప్రతి రిపోర్టును పబ్లిష్, టెలికాస్ట్ చేయడానికి ముందు ప్రతిసారీ వ్యక్తుల నుంచి ముందస్తు అనుమతి, సమ్మతి కోరాల్సి వస్తే అసలు ఆ వార్తలు విశ్వసనీయతను కోల్పోతాయని, అది ముందస్తు సెన్సార్‌షిప్‌కే దారితీస్తోందని పేర్కొన్నారు. ఈ కొత్త నిబంధనలతో దేశంలోని ప్రముఖ న్యూస్ రూమ్స్ మూతపడే ప్రమాదంద ఉందని పిటిషనర్ తరఫు లాయర్ ధర్మాసనానికి విన్నవించారు.

మీడియా సంస్థల అభ్యంతరాలు ఇవే..

గతంలో వచ్చిన డేటా ప్రొటెక్షన్ బిల్లుల ముసాయిదాలో జర్నలిజం రంగానికి మినహాయింపులు ఉన్నప్పటికీ, ప్రస్తుత చట్టంలో వాటిని తొలగించడం వల్ల జర్నలిస్టులు, సంపాదకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటారని పిటిషనర్లు పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులకు కల్పించిన అపరిమిత అధికారాల వల్ల సీక్రెట్ జర్నలిజం మూలాలు వెలుగులోకి వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. డీపీడీపీ చట్టం ద్వారా ఆర్‌టీఐ చట్టంలోని సెక్షన్ 8(1)(ఐ) కింద చేసిన సవరణను కూడా సవాల్ చేశామని. అది పౌరుల సమాచార హక్కును, గోప్యతను దెబ్బతీసేలా ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. ఈ నేపథ్యంలో కేసులో పూర్తి వాదనలు విన్న సీజే ధర్మాసనం కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

కేటీఆర్, హరీశ్ రావు భ్రమల్లో ఉన్నారు..

(మొదటిపేజీ తరువాయి)

కేసీఆర్ మేధావి అనుకుంటాం కానీ ఆలోచన లేకుండా అప్పులు చేశారని దుయ్యబట్టారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు పొందిన ప్రతి ఒక్కరూ మాకు ఓటు వేస్తారని, ఉచిత కరెంట్, 90 వేల ఉద్యోగాలు ఇచ్చామని వారంతా మావెంటే ఉన్నారన్నారు. ప్రభుత్వాలు వచ్చినా పోయినా పార్టీ పర్మినెంట్ అన్నారు. మాకు పార్టీనే బలం అని గ్రౌండ్?లో కాంగ్రెస్ బలంగా ఉందన్నారు.

NPPA పూర్తిగా పనికిరాని సంస్థగా కనిపిస్తోంది : సుప్రీంకోర్టు

(మొదటిపేజీ తరువాయి)

అలాగే రూ.11 ధర కలిగిన సెలైన్ డ్రిప్ లైన్‌ను ఆసుపత్రుల్లో రూ.270కి విక్రయించడం, రూ.5,000 విలువైన కార్డియాక్ స్టెంట్‌పై రూ.25,000 ఎంఆర్‌పీ వేయడం వంటి ఉదాహరణలను జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ధర్మాసనం ప్రస్తావించింది. ప్రభుత్వ పథకాలైన ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన కింద కార్పొరేట్ ఆసుపత్రులు తక్కువ ధరకు లభించే మందులను అధిక ఎంఆర్‌పీలతో క్లెయిమ్ చేస్తున్నాయని కోర్టు మండిపడింది. దీనివల్ల చివరికి పన్ను చెల్లింపుదారుల డబ్బు మోసపోతోందని, కార్పొరేట్ ఆసుపత్రులు సేవ పేరుతో వ్యాపారం చేస్తున్నాయని అసహనం వ్యక్తం చేసింది. రోగులను తమ ఇన్‌హౌస్ ఫార్మసీల నుంచే మందులు కొనాలని నిబంధనలు విధించే ఆసుపత్రుల తీరుపై విచారణ జరపాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆగ్రహం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం క్యాన్సర్ మందుల ట్రేడ్ మార్జిన్‌పై 30 శాతం పరిమితి విధిస్తున్నట్లు తెలిపినప్పటికీ, కేవలం క్యాన్సర్ మందులకే పరిమితం కాకుండా అన్ని రకాల ఔషధాలకు కఠినమైన ధరల నియంత్రణ నిబంధనలు వర్తింపజేయాలని కోర్టు సూచించింది. అన్ని మందులపై ఎంఆర్‌పీ ఆధారంగా ఏకరూపంగా 16 శాతం వరకు మాత్రమే రిటైల్ మార్జిన్ ఉండేలా ఒక సమగ్రమైన విధానాన్ని రూపొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

అచ్చన్నపల్లి గ్రామం లో మంగళవారం 10 నిముషాలు కార్యక్రమం

స్టార్ త్రినేత్రం, వేములవాడ :



వేములవాడ రూరల్ మండలం అచ్చనపల్లి గ్రామంలో మంగళవారం 10 నిముషాలు కార్యక్రమం అంగన్వాడీ కేంద్రం లో నిర్వహించడం జరిగింది. అంగన్వాడీ కేంద్రం లో అందించే సేవలు, పిల్లలలో పోషకాహార లోపం రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గూర్చి అవగాహన కల్గించారు .ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి లక్ష్మిరాజం డి డబ్ల్యూ ఓ, ఎంపీడీఓ శ్రీనివాస్ , సర్పంచ్ శంకర్, ఉప సర్పంచ్ తిరుపతి, సూపర్ వైజర్ సరిత, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,హెచ్ ఏం మహేష్,వార్డ్ మెంబర్లు, అంగన్వాడీ టీచర్ సులోచన, తల్లులు పాల్గొన్నారు

కాలుష్యం సమస్య పరిష్కారమయ్యే వరకు

వదిలిపెట్టే ప్రసక్తే లేదు

(మొదటిపేజీ తరువాయి)

క్యాన్సర్ వ్యాధితో ప్రాణాలు కోల్పోతున్నారు...

ఎదులాబాద్ లోని లక్ష్మీ నారాయణ చెరువు ఈ ప్రాంతంలోనే ఇది అతిపెద్ద చెరువు. కొన్ని వేల ఎకరాల పంట పొలాలు పచ్చని పంటలతో కళకళలాడే గ్రామం ఇది. అలాగే, వేలాది మంది మత్స్యకారులకు ఉపాధి కల్పించే జీవనాధారమైన చెరువు. కానీ నేడు ఈ చెరువు నీటిని చూస్తే కన్నీరొస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడైతే జవహర్ నగర్ డంప్ యార్డ్ నుంచి వచ్చే విషపూరిత 'లీచేట్' నీటికి ఎలాంటి వాటర్ ట్రీట్మెంట్ ఇవ్వకుండా వదులుతున్నారో అప్పటి నుంచి ఈ చెరువులో చేపలు చచ్చిపోతున్నాయని తెలిపారు. పశువులు, గొర్రెలు కూడా ఈ నీరు తాగి మృత్యువాత పడుతున్నాయని, ఈ కలుషిత నీరు బోర్లలోకి, బావుల్లోకి ఇంకిపోవడం వల్ల ఈ ఊరిలో వందలాది మంది కిడ్నీ వ్యాధుల బారిన పడ్డారు. వందలాది మంది క్యాన్సర్ రోగులు ఉన్నారని చెప్పారు. ఎదులాబాద్ చెందిన సుశీలమ్మ అనే మహిళ కాలుష్యం ప్రభావం తో క్యాన్సర్ రోగంతో చనిపోయిన విషయం ప్రస్తావించారు, అంతేకాక, ప్రజలు క్రానిక్ రెస్పిరేటరీ డిసీజెస్ (శ్వాసకోశ వ్యాధులు) బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. ఈ ప్రాంతంలో వీచే, పీల్చే గాలి వల్ల ఊపిరితిత్తుల వ్యాధులు, చర్మ వ్యాధులు, దద్దుర్లు వచ్చి ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని పేర్కొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలి..

నాకంటే ముందు ఇక్కడి ఎంపీగా ఉన్నటువంటి రేవంత్ రెడ్డి అనాడు ఎన్జీటీ (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్) లో, సుప్రీంకోర్టులో కేసులు వేశారు. ఇవాళ అదే వ్యక్తి చేతికి ముఖ్యమంత్రి పదవి వచ్చినప్పటికీ, మూడేండ్లు గడిచినా, అఖిలపక్ష నాయకులమంతా వెళ్లి కలిసినా దీనికి ఇప్పటివరకు ఎలాంటి పరిష్కార మార్గం దొరకలేదని విమర్శించారు. ఇవాళ టెక్నాలజీ, శాస్త్ర విజ్ఞానం విపరీతంగా పెరిగింది. ప్రభుత్వం భారీగా డబ్బులు ఖర్చు పెడుతోంది. ఒక్క కిలో చెత్త కూడా వృథా కాకుండా దాని ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. వ్యవసాయానికి పనికొచ్చే ఆర్గానిక్ మ్యానూర్ (సేంద్రియ ఎరువు) తయారు చేసుకునే అవకాశం ఉందని, ప్రభుత్వం వెంటనే ఒక ప్రాజెక్ట్ రిపోర్ట్ రూపొందించాలని సూచించారు

జవహర్ నగర్‌లో భారీ బహిరంగ సభ

ఇవాళ మూసీ ప్రక్షాళన చేస్తారని అనుకుంటే, అది 'పెనం మీద నుంచి పొయ్యిలో వడ్డట్టు' తయారైందని అన్నారు. ఒకవైపు మూసి కెమికల్స్, మరోవైపు జవహర్ నగర్ లీచేట్ నీటితో ప్రజలు అల్లాడిపోతున్నారు. కాబట్టి ఎదులాబాద్ నుంచే పాదయాత్ర ప్రారంభించి నాలుగు రోజుల పాటు 60 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి, చివరిగా జవహర్ నగర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నట్లు ఈటల ప్రకటించారు.

శాశ్వత పరిష్కారం చూపాలి...

హైదరాబాద్ చుట్టుపక్కల జనావాసాలు లేని ప్రాంతంలో 20, 30 కిలోమీటర్ల దూరంలో డంప్ యార్డులను ఏర్పాటు చేయాలి. ఈ ప్రజలు అనుభవిస్తున్న దుఃఖం, బాధ భవిష్యత్తులో అక్కడ ఎవరూ అనుభవించకుండా ఆధునిక కాలుష్య రహిత డంప్ యార్డులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో, ఈ సమస్య పరిష్కారమయ్యే వరకు లక్షలాది మంది ప్రాంత ప్రజలతో కలిసి భవిష్యత్తులో తీవ్రమైన ఉద్యమ కార్యాచరణను ప్రారంభిస్తామని హెచ్చరించారు. లక్షలాది మంది మత్స్యకారులు, కులవృత్తులపై ఆధారపడిన ప్రజలకు న్యాయం జరిగే వరకు ఇక్కడి పార్లమెంట్ సభ్యుడిగా బాధితుల పక్షాన పోరాడుతానని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా పదాధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బాధితులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గోడు వెళ్లబోసుకున్న జనం

ఎంపీ ఈటల ఎదులాబాద్ లక్ష్మీ నారాయణ చెరువులో పసుపు కుంకుమ వేసి పూజల తర్వాత మత్స్యకారుల సమస్యలు విన్నారు.' సంపాదించుకున్న సంపదంతా డాక్టర్లకే, మందులకే పోతోందిసార్.. మేము ఎంతో సంతోషంగా బతికినోళ్లం, ఇవాళ ఈ జవహర్ నగర్ డంప్‌వల్ల మా జీవితాలు పాడైపోయాయి' అని ఎంపీ ఈటల రాజేందర్ తో ప్రజలు గోడు వెళ్లబోసుకున్నారు.

ఓటరు ఫారం-6లో మార్పుల వివాదం..

(మొదటిపేజీ తరువాయి)

ఫారం-6లో మార్పులకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చినట్లు ఎన్నికల సంఘం ప్రెస్‌నోట్ విడుదల చేసిందని గురుస్వామి కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అయితే, కోర్టు అలాంటి అనుమతి ఇవ్వలేదని ఆమె స్పష్టం చేశారు. ఈసీఐ దాఖలు చేసిన అఫిడవిట్‌లో తమ ఆరోపణలకు బలం చేకూర్చే అంశాలు ఉన్నాయని గురుస్వామి పేర్కొన్నారు. ఫారం-6కు జతచేసిన డిక్లరేషన్‌ను ఆన్‌లైన్‌లో ప్రదర్శించిన విధానం వల్ల ఫారంలో మార్పులు చేసినట్లు భావించే అవకాశం ఉందని ఎన్నికల సంఘం అంగీకరించిన విషయాన్ని ప్రస్తావించారు. దీంతో ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తామని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఫారం-6లో మార్పులపై ఈసీఐకి నోటీసులు జారీ చేసిన త్రిసభ్య ధర్మాసనం, తదుపరి విచారణను వాయిదా వేసింది.

ఈసీఐ అఫిడవిట్‌పై కౌంటర్‌కు గడువు:

ఎన్నికల సంఘం దాఖలు చేసిన అఫిడవిట్‌పై తమ వాదనలను సమర్పించేందుకు పిటిషనర్ల తరఫు న్యాయవాదులు సమయం కోరారు. రిజాయిండర్ దాఖలు చేయడానికి వారం రోజుల గడువు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన సీజేఐ.. 10 రోజుల సమయం కావాలా అని ప్రశ్నించారు. దీపావళి సెలవుల సమయాన్ని ఉపయోగించుకుని రిజాయిండర్ దాఖలు చేయాలని పిటిషనర్లకు సూచించారు. ఈసీఐ సమాధానంపై తమ వాదనలను సమర్పించిన తర్వాత తదుపరి విచారణ చేపట్టనున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం పనితీరు, ఎస్ఐఆర్ ప్రక్రియలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారన్న ఆరోపణలకు సంబంధించిన పిటిషన్లపైనా సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) నిర్ణయాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌తో పాటు, వివిధ రాజకీయ పార్టీల నేతలు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను కూడా వాయిదా వేసింది. ఈసీఐ నిర్ణయాలు తీసుకున్న విధానం, వాటికి సంబంధించిన సంప్రదింపులు, నిర్ణయాలు ఏకగ్రీవంగా తీసుకున్నారా లేదా అనే అంశాలు కీలకమని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు. సంబంధిత ఫైల్ నోటింగ్స్‌ను భద్రపరచాలని కోరారు. వివిధ పిటిషన్లపై తదుపరి విచారణను నవంబర్ 17కు వాయిదా వేసినట్లు సమాచారం. ఫారం-6లో మార్పులపై వచ్చిన ఆరోపణలు, ఎన్నికల సంఘం వివరణ, పిటిషనర్ల ప్రతివాదనల నేపథ్యంలో తదుపరి విచారణ ప్రాధాన్యం సంతరించుకుంది.

మణికుమార్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



స్టార్ త్రినేత్రం, జనగామ:

జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం వినూత్న సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ పట్టణంలోని ధర్మకంచ జడ్పీహెచ్ఎన్ ఉన్నత పాఠశాల గ్రంథాలయంలో 65 మంది మహనీయుల చరిత్రలు కలిగిన పుస్తకాలను అందజేశారు. విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా గ్రంథాలయంలో వున్నకాలను అందుబాటులో ఉంచి, ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కనకయ్య మాట్లాడుతూ.. మంతెన మణికుమార్ పుట్టినరోజును పురస్కరించుకుని గ్రంథాలయానికి పుస్తకాలు అందించడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని కొనియాడారు.అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ.. ఫౌండేషన్ ఆశయాలకు అనుగుణంగా గత పదేళ్లుగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదానం, విద్యాదానం, రక్తదానంతో పాటు సమాజంలోని సమస్యల పరిష్కారం, అభివృద్ధి లక్ష్యంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పుట్టినరోజు జరుపుకుంటున్న మంతెన మణికుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కనకయ్య, ఉపాధ్యాయులు అనిత, నిర్మల, కరుణ,



అమ్మ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కొయ్యడ రవి, కవి, రచయిత రామ సిద్ధార్థ, భోగ బింగి నరసింహులు, మంద సాయి, సిద్దిరాల నవీన్, సిద్దిరాల చందు, సాయి తేజ్, పిట్టల కృష్ణ, తుంగ సతీష్, బొల్లం కనకరాజు, కొయ్యడ విశ్వ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌కు బీఆర్ఎస్ నాయకుల సన్మానం



స్టార్ త్రినేత్రం, వర్ధన్నపేట:

వర్ధన్నపేట పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ భోగం ప్రవీణ్ కుమార్‌ను బీఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట మున్సిపల్, మండల నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా వర్ధన్నపేటకు వచ్చిన ప్రవీణ్ కుమార్‌కు శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ప్రజలకు న్యాయం జరిగేలా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు గోధుమల మధుసూదన్, మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి, మున్సిపల్ కౌన్సిలర్లు సిలివేరు కుమారస్వామి యాదవ్, గుజ్జ వీర రాఘవ రావు, తిరుపతి సురేష్, సింగరబోయిన రమరాజశేఖర్, బానోత్ జ్యోతి నవీన్, మాజీ దేవస్థానం చైర్మన్ ఏరుకొండ వేణుగోపాల్ రావు, పట్టణ సామాజిక మాధ్యమాల కన్వీనర్ సిలివేరు శ్రీధర్ యాదవ్, ఇల్లంద గ్రామ పార్టీ అధ్యక్షుడు అంబటి ఎల్లస్వామి, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి డా. కొండేటి శ్రీనివాస్, పట్టణ 7వ డివిజన్ అధ్యక్షుడు ఎలికట్టే యాకయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా తిరుపతి, నాయకులు యాకర సందీప్, పిట్టల రాజు, శ్రీరామోజు యాకంబ్రా చారి తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో ముందంజలో కృష్ణ గోపాల్ సేవా సమితి..

తాన్యా రహేజా వ్యాపార ప్రారంభోత్సవం సందర్భంగా అన్నదానం

300 మంది చిన్నారులకు అల్పాహారం పంపిణీ



స్టార్ త్రినేత్రం, వనస్థలిపురం:

సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో మానవత్వం, సేవాభావాన్ని చాటుతూ కృష్ణ గోపాల్ సేవా సమితి మరో సేవా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఢిల్లీకి చెందిన తాన్యా రహేజా నూతన వ్యాపార ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం అనాథ, పేద పిల్లలు చదువుకుంటున్న పాఠశాలలో అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 300 మంది పేద చిన్నారులకు ఉదయం టిఫిన్ పంపిణీ చేశారు. చిన్నారులందరూ ఆనందంగా అల్పాహారం స్వీకరించి, తాన్యా రహేజా ప్రారంభించిన నూతన వ్యాపారం రోజురోజుకూ అభివృద్ధి చెందాలని, ఆమె వ్యాపార రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి విశేష విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. చిన్నారుల అమాయకమైన చిరునవ్వులు, ఆప్యాయతతో కూడిన ఆశీస్సులు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వ్యాపార ప్రారంభోత్సవం వంటి శుభ సందర్భాలను కేవలం వ్యక్తిగత వేడుకలకే పరిమితం చేయకుండా, పేద పిల్లలకు ఆహారం అందించడం ద్వారా సమాజానికి మేలు చేసే విధంగా నిర్వహించడం అభినందనీయమని నమితి ప్రతినిధులు పేర్కొన్నారు. సేవా భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా పేద పిల్లలకు అల్పాహారం అందించడంతో పాటు, తాన్యా రహేజా నూతన వ్యాపార ప్రయాణానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులు, సభ్యులు తాన్యా రహేజాకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆమె నూతన వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తూ పేదలు, అనాథ పిల్లలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపు



పేద పిల్లలకు అన్నదానం, అల్పాహార పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించాలనుకునే దాతలు, సేవాభిలాషులు కృష్ణ గోపాల్ సేవా సమితిని సంప్రదించాలని ప్రతినిధులు కోరారు. శుభకార్యాలు, పుట్టినరోజులు, వ్యాపార ప్రారంభోత్సవాలు తదితర సందర్భాల్లో నిరుపేదలకు ఆహారం అందించడం ద్వారా సమాజానికి సేవ చేసే అవకాశం ఉందని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలనుకునే వారు కృష్ణ గోపాల్ సేవా సమితి ఫోన్ నంబర్ 8106876999 ను సంప్రదించాలని సూచించారు.

తెలంగాణ ప్రజాప్రంట్ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

తెలంగాణ ప్రజాప్రంట్ రాష్ట్ర కార్యదర్శి పాకాల వెంకన్న





స్టార్ త్రినేత్రం, హన్మకొండ:

ఈ నెల 31న కొత్తగూడెంలో నిర్వహించనున్న తెలంగాణ ప్రజాప్రంట్ 17వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజాప్రంట్ రాష్ట్ర కార్యదర్శి పాకాల వెంకన్న పిలుపునిచ్చారు. ఈ మేరకు హన్మకొండలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఆయన ఆధ్వర్యంలో మంగళవారం సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పాకాల వెంకన్న మాట్లాడుతూ.. తెలంగాణ అస్తిత్వంపై మరోసారి కోస్తాంధ్ర పెట్టుబడిదారుల ఆధిపత్యం ప్రారంభమైందని పేర్కొన్నారు. ఈ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ప్రజాస్వామిక తెలంగాణ కోసం పోరాడాలనే నినాదంతో కొత్తగూడెంలో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు విద్యార్థులు, మేధావులు, కార్మికులు, రైతులు, మహిళలు, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాప్రంట్ రాష్ట్ర నాయకులు కడమంచి వెంకన్న, కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థి నాయకులు, డీఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రవణ్, జిల్లా కన్వీనర్ శివ, టీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భరత్, పీడీఎస్యూ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్‌లో తెలంగాణ ఉద్యమకారుల 'అలయ్ బలయ్'...

తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్లపట్టాలు ఇబ్రహీంపట్నం నుంచే శ్రీకారం...

జీవో వచ్చిన 24గంటల్లో స్థలాలు చూపించే బాధ్యత నాది...

ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి ....

ఈ సారి 80వేల మెజార్టీతో గెలుస్తానన్న మల్‌రెడ్డి రంగారెడ్డి...



స్టార్ త్రినేత్రం, అబ్దుల్లాపూర్‌మెట్:

హైలెవెల్ కమిటీ నిర్ణయం మేరకు జీవో వచ్చిన 24 గంటల్లో తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాల కేటాయింపునకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచే శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. అర్హులైన ఉద్యమకారులందరికీ వారు కోరిన చోట ఇంటిస్థలం చూపించే బాధ్యత తనదని చెప్పారు. తొర్రూర్‌లో మంగళవారం రంగారెడ్డి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగిన 'అలయ్ బలయ్' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ..కేసీఆర్ ఒక్కరితోనే తెలంగాణ రాలేదని... ఎంతో మంది త్యాగాలతో ప్రత్యేక రాష్ట్రం వచ్చినట్లు మల్‌రెడ్డి తెలిపారు. ఏ లక్ష్యంతోనైతే సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిందో... వదేళ్లలో అది నెరవేరకుండా, ఒక్క కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. కబ్జాలు, లంచాలతో కొందరు దోచుకొని, రాష్ట్రాన్ని మాత్రం ఆగం చేశారన్నారు. ఉద్యమలక్ష్యం నెరవేర్చేందుకే పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, సన్నబియ్యం వంటిణీలాంటి నిర్ణయాలు ప్రజాప్రభుత్వం తీసుకున్నట్లు చెప్పారు. తెలంగాణ కోసం పోరాడిన వారికి పదేళ్లలో ఎలాంటి గుర్తింపు లభించలేదన్న మల్‌రెడ్డి... ఉద్యమకారులందరికీ ఇళ్లస్థలాలు పంపిణీ చేసేందుకే హైలెవెల్ కమిటీ వేసినట్లు చెప్పారు. జీవో వచ్చిన 24గంటల్లో నియోజకవర్గంలో ఉద్యమకారులకు స్థలాలు చూపించే బాధ్యత తనదని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్న మల్‌రెడ్డి రంగారెడ్డి.. తాను 80 వేల మెజార్టీతో గెలువకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానన్నారు. ఈ దఫా ఇళ్లపట్టాలిస్తామని... మళ్లీ గెలిచాక ఉద్యమకారులందరికీ గృహాలు నిర్మించి ఇస్తామని చెప్పారు.

బీరప్ప స్వామి, కమరాతి దేవి కల్యాణోత్సవంలో పాల్గొన్న మధుయాష్కి గౌడ్

కర్మన్‌ఘాట్--బైరామల్‌గూడలో వైభవంగా కల్యాణ మహోత్సవం..



స్టార్ త్రినేత్రం, కర్మన్‌ఘాట్:

బైరామల్‌గూడలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి, కమరాతి దేవి కల్యాణోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవానికి ఆలయ కమిటీ సభ్యుడు చీర ప్రదీప్ కురుమ ఆహ్వానం మేరకు ఏఐపీసీ చైర్మన్ మధు యాష్కి గౌడ్, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు ఘనంగా సన్మానం చేసి స్వాగతం పలికారు. అనంతరం మధు యాష్కి గౌడ్ తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముక్కు అతిథులు మాట్లాడుతూ.. ఆలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, తరతరాలుగా వస్తున్న ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి కల్యాణోత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు, సమాజంలో ఐక్యతను బలోపేతం చేస్తాయని అన్నారు. భక్తులందరూ సుఖసంతోషాలతో జీవించాలని, బీరప్ప స్వామి, కమరాతి దేవి ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్త కుర్మ శివకుమార్ కురుమ, మాధవ నగర్ కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్, కర్మన్‌ఘాట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల రమాకాంత్ గుప్తా, ఏపూరి బద్రీనాథ్ గుప్తా, ఎరుకల విశ్వనాథ్ గౌడ్, చీర బాలరాజు, చీర అభిలాష్ కురుమ, శ్రీకాంత్ గౌడ్, నోముల రవీందర్ గౌడ్, జక్క సందీప్, మాడూరి శివ కురుమ, కళ్లే క్రాంతి కుమార్ తదితరులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.కల్యాణోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొనగా, భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు సమర్పించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.

జవహర్ నగర్ డంపింగ్ యార్డు తరలింపుకై కదంతొక్కిన బీజేపీ

ఎంపీ ఈటల పాదయాత్రలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

స్టార్ త్రినేత్రం, హైదరాబాద్:



జవహర్ నగర్ డంపింగ్ యార్డు వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దానిని తక్షణమే అక్కడి నుంచి తరలించాలని డిమాండ్ చేస్తూ మల్కాజిగిరి పార్లమెంట్ నభ్యులు ఈటల రాజేందర్ చేపట్టిన "చలో జవహర్ నగర్" పాదయాత్రకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బీజేపీ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ.. జవహర్ నగర్ డంపింగ్ యార్డు నుండి వెలువడే దుర్వాసన, విషవాయువుల వల్ల పరిసర ప్రాంతాల ప్రజలు శ్వాసకోశ, చర్మ వ్యాధుల బారిన పడుతూ తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు, పర్యావరణం పూర్తిగా కలుషితమై ప్రజల జీవనం దుర్భరంగా మారిందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ కనీస బాధ్యత అని గుర్తుచేశారు. డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేంత వరకు, దానిని జనావాసాలకు దూరంగా తరలించే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన నిలిచి రాజీలేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన ఈ పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని సంఘీభావం ప్రకటించారు. ఈ పాదయాత్రలో బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

పిగ్లీపూర్‌లో 'వీబీ-జీ రామ్ జీ' ఫార్మ్ పాండ్ పనుల ప్రారంభం

రైతులకు సాగునీటి భరోసా - భూగర్భ జలాల పెంపే లక్ష్యం

రైతుల సాగునీటి భరోసాకే ప్రాధాన్యత: సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి

స్టార్ త్రినేత్రం, అబ్దుల్లాపూర్‌మెట్:



గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి వనరుల పెంపుదల, భూగర్భ జలాల పరిరక్షణే లక్ష్యంగా 'వీబీ-జీ రామ్ జీ' పథకంలో భాగంగా పిగ్లీపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఫార్మ్ పాండ్ (పంట కుంట) నిర్మాణ పనులను సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. స్థానిక రైతు కోలన్ జంగారెడ్డి పొలంలో చేపట్టనున్న ఈ ఫార్మ్ పాండ్ తవ్వకం పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోట ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి రైతు సాగునీటి కొరత లేకుండా పంటలు పండించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో కురిసే ప్రతి నీటిబొట్టును వృథా పోనివ్వకుండా ఈ పంట కుంటల్లో నిల్వ చేసుకోవడం ద్వారా వేసవి కాలంలో సైతం పంటలకు అవసరమైన తడిని అందించవచ్చని తెలిపారు. ఈ ఫార్మ్ పాండ్ల ద్వారా సమీపంలోని బోరుబావుల్లో భూగర్భ జలాలు రీఛార్జ్ అవుతాయని, రైతుల పెట్టుబడి భారం తగ్గి ఆర్థికంగా స్థిరపడేందుకు ఇవి ఎంతగానో మేలు చేస్తాయని ఆయన పేర్కొన్నారు. అర్హులైన రైతులందరూ తమ పొలాల్లో ఫార్మ్ పాండ్లను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధి హామీ కూలీలు, పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

నాగోల్‌లో చిరుత సంచారమంటూ

తప్పుడు ప్రచారం: యువకుడిపై కేసు నమోదు

చాట్‌జీపీటీతో ఫేక్ ఫోటో సృష్టించి కలకలం

తప్పుడు ప్రచారాలు, వదంతులు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు: నాగోల్ సిఐ మహమ్మద్ జానీ

స్టార్ త్రినేత్రం, నాగోల్:



జనావాసాల్లో చిరుతపులి సంచరిస్తోందంటూ నకిలీ ఫోటోను సృష్టించి ప్రజలను భయాందోళనలకు గురిచేసిన ఓ యువకుడిపై నాగోల్ పోలీసులు కేసు నమోదు చేశారు. నాగోల్ సిఐ మహమ్మద్ జానీ తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫతుల్లాగూడ, ఆనంద్ నగర్‌లోని భాష్యం స్కూల్ సమీపంలో ఈ నెల 24 అర్ధరాత్రి చిరుతపులి సంచరిస్తోందంటూ ఉప్పల్ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి సమాచారం అందింది. దీంతో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది వెంటనే అప్రమత్తమై రంగంలోకి దిగారు. ఘటనా స్థలానికి చేరుకుని పరిసర ప్రాంతాలను పరిశీలించగా, అక్కడ చిరుత సంచరించిన ఆనవాళ్లు ఏవీ కనిపించలేదు.ఈ సమాచారంపై లోతుగా విచారణ చేపట్టగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. కర్ణాటకలోని హుబ్లీకి చెందిన సచిన్ (21, ప్రైవేట్ ఉద్యోగి, ప్రస్తుత నివాసం ఫతుల్లాగూడ) అనే యువకుడు మద్యం మత్తులో చాట్‌జీపీటీ ద్వారా చిరుతపులి నకిలీ ఫోటోను కృత్రిమంగా సృష్టించాడు. అనంతరం ఆ ఫోటోను తన యజమానికి పంపించగా, ఆ యజమాని దానిని నాగోల్ పోలీసులకు చేరవేశాడు. ఫేక్ ఫోటో కారణంగా అధికారులు, సిబ్బంది సమయం వృథా కావడంతో పాటు ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ ఘటనపై ఉప్పల్ ఫారెస్ట్ డివ్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎం. అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు సచిన్‌పై నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సోషల్ మీడియాలో వచ్చే ఇలాంటి తప్పుడు ప్రచారాలను, నకిలీ ఫోటోలను నమ్మవద్దని, వదంతులు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నాగోల్ సిఐ మహమ్మద్ జానీ హెచ్చరించారు.

వృషకర్మ.. నాగచైతన్య మార్కెట్ ఏ లెవెల్లో పెరిగిందంటే..



లేటెస్ట్ సమాచారం ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక మూడు రాష్ట్రాల థియేట్రికల్ హక్కులను దిల్ రాజుకు చెందిన ఎస్వీసీ రిలీజ్ రూ.45 కోట్లకు తీసుకుంది. నాగచైతన్య కెరీర్‌కు 'తండేల్' ఎంత పెద్ద బూస్ట్ ఇచ్చిందో ఇప్పుడు ఆయన కొత్త సినిమా బిజినెస్ చూస్తే అర్థమవుతోంది. గతంలో చైతూ సినిమాల థియేట్రికల్ రైట్స్ ఒక రేంజ్‌లో ఉంటే ఇప్పుడు అంతకుమించి అనేలా ఉన్నాయి. 'వృషకర్మ' కోసం డిస్ట్రిబ్యూటర్లు భారీ డీల్స్ ఇచ్చేందుకు ముందుకొస్తున్నారు. ముఖ్యంగా దిల్ రాజు ఈ సినిమా కోసం చేస్తున్న డీల్ టాలీవుడ్ ట్రేడ్ వర్గాల్లో ఆసక్తి పెంచుతోంది. నాగచైతన్య కెరీర్‌లోనే అత్యధిక ప్రీరిలీజ్ బిజినెస్ చేస్తున్న సినిమాగా 'వృషకర్మ' నిలుస్తోంది. లేటెస్ట్ సమాచారం ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక మూడు రాష్ట్రాల థియేట్రికల్ హక్కులను దిల్ రాజుకు చెందిన ఎస్వీసీ రిలీజ్ రూ.45 కోట్లకు తీసుకుంది. ఇందులో రూ.40 కోట్లు నాన్‌రిఫండబుల్ కాగా, మిగిలిన రూ.5 కోట్లు రిఫండబుల్ ఒప్పందంలో భాగంగా ఉన్నట్లు ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తోంది. నిజానికి 'తండేల్'కు ముందు నాగచైతన్య మార్కెట్ పరిస్థితి వేరు. చందూ మొండేటి దర్శకత్వంలో వచ్చిన 'తండేల్' వంద కోట్లకు పైగా వసూళ్లతో చైతూ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది.ఆ విజయం తర్వాత ఆయన ఎంచుకున్న 'వృషకర్మ' బడ్జెట్, మేకింగ్, బిజినెస్ అన్నింటిలోనూ మరో మెట్టు పైకి వెళ్లింది. పైగా థియేట్రికల్ బిజినెస్ ఒక్కటే కాదు. 'వృషకర్మ' డిజిటల్, శాటిలైట్ హక్కులను ప్రముఖ సంస్థ భారీ ధరకు దక్కించుకున్నట్లు తెలుస్తోంది. నాగచైతన్య కెరీర్‌లో నాన్ థియేట్రికల్ పరంగా కూడా ఇదే అతిపెద్ద డీల్‌గా చెబుతున్నారు. ఇప్పుడు మొత్తంగా విడుదలకు ముందే ఇండస్ట్రీలో 100 కోట్లకు పైగా బిజినెస్ చేసే హీరోగా నాగచైతన్య రేంజ్ మారుతోంది. 'విరూపాక్ష'తో బ్లాక్‌బస్టర్ అందుకున్న కార్తీక్ దండు ఈ సినిమాకు దర్శకుడు కావడం మరో పెద్ద ప్లస్. మైథలాజికల్ అంశాలతో కూడిన అడ్వెంచర్ థ్రిల్లర్‌గా 'వృషకర్మ'ను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. నాగచైతన్య లుక్, ఇప్పటివరకు విడుదలైన గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ రైటింగ్స్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. భారీ సెట్స్, వీఎఫ్ఎక్స్‌తో కొత్త ప్రపంచాన్ని చూపించేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. డిసెంబర్ 4న 'వృషకర్మ' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తెలుగు రాష్ట్రాల్లో మంచి థియేట్రికల్ నెట్‌వర్క్ ఉన్న దిల్ రాజు ఇప్పుడు కర్ణాటక హక్కులను కూడా తీసుకోవడంతో రిలీజ్ ప్లానింగ్‌కు అదనపు బలం దొరికింది. ముఖ్యంగా 'తండేల్' తర్వాత నాగచైతన్య సినిమాను ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారనే ఆసక్తి ఉంది. ఇప్పటివరకు లవ్ స్టోరీలు, ఫ్యామిలీ సినిమాలతో ఎక్కువ విజయాలు అందుకున్న చైతూ ఈసారి భారీ మైథలాజికల్ అడ్వెంచర్‌తో వస్తున్నారు. ప్రీరిలీజ్ బిజినెస్‌లో ఇప్పటికే కెరీర్ లో టాప్ రికార్డులు అందుకున్న చైతన్యకు బాక్సాఫీస్ దగ్గర కూడా మరో బిగ్ ఓపెనింగ్స్ దక్కుతాయని అర్థమవుతుంది.

'కింగ్' బ్లడ్ బాత్ ప్రేమతో!

ఇటీవలి కాలంలో భారీ రక్తపాతం, క్రూరత్వంతో కూడుకున్న యాక్షన్ సినిమాలు ప్రజల ముందుకు వస్తున్నాయి. ఇటీవలి కాలంలో భారీ రక్తపాతం, క్రూరత్వంతో కూడుకున్న యాక్షన్ సినిమాలు ప్రజల ముందుకు వస్తున్నాయి.



యానిమల్, కిల్, మార్కో, మిర్జాపూర్, దురంధర్ .. ఇవన్నీ బ్లడ్ బాత్ కు సంబంధించిన జానర్ లో పీక్స్ చూపించాయి. చూస్తుంటే ఇప్పుడు కింగ్ ధోరణి కూడా అందుకు మినహాయింపుగా కనిపించడం లేదు. అతడు ఒక కాజ్ కోసం బ్లడ్ బాత్ కి వెనకాడడని తాజాగా రిలీజైన కింగ్ పోస్టర్ చూడగానే అర్థమవుతోంది.. దీనిని బట్టి ఇప్పటివరకూ వచ్చిన బ్లడ్ బాత్ సినిమాలను కింగ్ ఫాలో అవుతున్నాడా? అనే సందేహాలు కలగక మానవు. సిద్ధార్థ్ ఆనంద్ లాంటి ట్యాలెంటెడ్ డైరెక్టర్ పఠాన్ తర్వాత షారూఖ్ ని ఈ తరహా బ్లడ్ బాత్ సినిమాలో చూపించాలనుకున్నారా? అనే కోణంలో విశ్లేషిస్తూ షారూఖ్ కూడా అదే మాయలో పడిపోయాడా? అనేది ఎనలైజ్ చేస్తూ 5 పేరాగ్రాఫ్స్ ఆర్టికల్ ఈ కింది ఇన్ పుట్స్ వాడుకుని రాయండి.. బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక యాక్షన్ థ్రిల్లర్ చిత్రం -కింగ్- కి సంబంధించిన ఒక సంచలనాత్మక పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా పోస్టర్‌లో షారుఖ్ ఖాన్ ముఖంపై రక్తం చారలు, గాయాలు, చేతిలో గన్ పట్టుకున్న రగ్గడ్ లుక్‌తో పాటు నోటి మధ్యలో ఎర్రటి గులాబీ పువ్వును కరుచుకుని కనిపిస్తున్నారు. --ఖాతీల్ నహీ.. ఆషిక్ హూన్...-- (నేను హంతకుడిని కాను.. ప్రేమికుడిని...) అనే క్యాప్షన్‌తో రొమాన్స్, వైలెంట్ యాక్షన్ కాంబినేషన్‌లో ఈ లుక్‌ను డిజైన్ చేశారు. ఈ సినిమాలో షారుఖ్ ఖాన్‌తో పాటు ఆయన కుమార్తె సుహానా ఖాన్ ఒక కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం.

ప్రేమ, పెళ్లి పుకార్లపై సుడిగాలి సుధీర్‌ని కడిగేసిన సత్తి..!

సుధీర్ 'గోట్' సినిమా ప్రమోషన్‌లో భాగంగా బిత్తిరి సత్తితో ఇంటర్వ్యూ పాల్గొన్నాడు. ఆ ఇంటర్వ్యూలో హీరోయిన్ దివ్య భారతి కూడా పాల్గొన్నారు. తెలుగు బుల్లి తెర ప్రేక్షకులకు సుడిగాలి సుధీర్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. బుల్లి తెరపై ఆకాశమే హద్దు అన్నట్లుగా ఎదిగిన సుధీర్ సినిమాల్లోనూ తన అదృష్టంను పరీక్షించుకుంటున్నాడు. సినిమాల్లో ఇప్పటి వరకు లక్ కలిసి రాలేదు. అయినా ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నాడు. హీరోగా సుధీర్ నటించిన 'గోట్' సినిమా విడుదలకు రెడీ అయింది. చాలా కాలం క్రితమే ఈ సినిమా ప్రారంభం అయినప్పటికీ కొన్ని కారణాల వల్ల ఆలస్యం అవుతూ వచ్చింది. ఈ ఏడాది ఉంటుందా లేదా అనే అనుమానాల మధ్య ఇటీవలే సినిమా విడుదల తేదీని ప్రకటించారు. నవంబర్ 12న తెలుగు ప్రేక్షకుల ముందుకు థియేటర్ల ద్వారా రాబోతున్న గోట్ ప్రమోషన్ లో సుధీర్ హీరోయిన్‌తో కలిసి పాల్గొంటున్నాడు. ఈ సందర్భంగా సుధీర్ పలు ఆసక్తికర విషయాలను మీడియాతో షేర్ చేసుకోవడం, ఇంటర్వ్యూల్లో సినిమాలకు సంబంధించిన విషయాలు మాత్రమే కాకుండా వ్యక్తిగత విషయాలను సైతం పంచుకోవడం చేస్తున్నాడు. లో హీరోయిన్ దివ్య భారతి కూడా పాల్గొన్నారు. బిత్తిరి సత్తి ఇంటర్వ్యూలో ప్రశ్నలు ఫన్నీగా, అందరినీ ఆకట్టుకునే విధంగా అడుగుతూ ఉంటాడు. ఎవరూ అడగని విషయాలను కూడా జోక్‌గానే బిత్తిరి సత్తి అడుగుతూ, సిల్లీగా జోకులు వేస్తూ, గెస్ట్‌ల నుంచి రాబట్టాల్సింది రాబడుతూ ఉంటాడు. సుధీర్ టీవీల్లో ఎక్కువగా కనిపిస్తాడు కానీ, పర్సనల్ లైఫ్ గురించి ఎక్కువగా బయటకు రానివ్వడు. సుధీర్ కి పెళ్లి అయిందనే ప్రచారం ఉంది. కానీ అది నిజం కాదు. ఆ విషయాన్ని కూడా సుధీర్ బయటకు వచ్చి ఇంతకు ముందు చెప్పిన దాఖలాలు లేవు. ఎట్టకేలకు బిత్తిరి సత్తి ఇంటర్వ్యూలో సుడిగాలి సుధీర్ తన రిలేషన్‌షిప్స్ గురించి స్పందించాడు. బిత్తిరి సత్తి జోక్ చేస్తున్నట్లుగానే చేస్తూ సుధీర్ ను కడిగేసినట్లుగా ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సుధీర్ పెళ్లి వార్తలు... బిత్తిరి సత్తి పెళ్లి ఎప్పుడు చేసుకుంటావు, యాంకర్‌తో ప్రేమలో ఉన్నావా అంటూ ప్రశ్నించిన సమయంలో సుధీర్ మాట్లాడుతూ... పెళ్లి గురించి ఎలాంటి ఆలోచన లేదు. ప్రస్తుతం సోలో లైఫ్ ను హ్యాపీగా సాగిస్తున్నాను. దీన్ని కాంప్లికేట్ చేసుకోవాలి అనుకోవడం లేదని సుధీర్ అన్నాడు. పెళ్లి అనే థాట్ వస్తేనే భయం వేస్తుంది అన్నట్లుగా ఫన్నీ కామెంట్స్ చేశాడు. మొత్తానికి సుధీర్ సోలోగానే ఉన్నాను, పెళ్లి ఆలోచన ప్రస్తుతానికి లేదు అని తేల్చి చెప్పాడు. అయితే సుధీర్ ఫ్యామిలీ మెంబర్స్ మాత్రం పెళ్లి విషయమై చాలా ఒత్తిడి చేస్తున్నారట. సుధీర్ ఎవరినో ఒకరిని పెళ్లి చేసుకోవాల్సిందే అంటూ గొడవ చేస్తున్నారట. ఈ విషయాన్ని ఆయన స్నేహితులు రామ్ ప్రసాద్, గెటప్ శ్రీనులు చెబుతూ ఉంటారు. కానీ గతంలో పెళ్లి నిశ్చితార్థం జరిగి క్యాన్సల్ కావడంతో మళ్లీ పెళ్లి విషయమై ఆయన ఆసక్తి చూపడం లేదని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. మరో వైపు రష్మి గౌతమ్ సైతం పెళ్లి విషయమై ఎలాంటి క్లారిటీ ఇవ్వక పోవడంతో బుల్లితెర ప్రేక్షకులు వీరిద్దరూ పెళ్లి చేసుకుంటే బాగుంటుంది కదా అంటున్నారు. కానీ ఇద్దరూ మంచి స్నేహితులుగా మాత్రమే ఉంటామని ప్రకటించారు. వేదవ్యాస్ దర్శకత్వంలో గోట్ మూవీ... ఇక సుధీర్ గోట్ సినిమా విషయానికి వస్తే.. ఈ సినిమాకు వేదవ్యాస్ ఆకుల దర్శకత్వం వహించాడు. సుధీర్ ను మాస్ అండ్ క్లాస్ లుక్‌లో చూపించబోతున్నట్లుగా దర్శకుడు చెబుతున్నాడు. విభిన్నమైన నేపథ్యంలో రూపొందిన సినిమా కావడంతో తప్పకుండా ప్రేక్షకులను మెప్పిస్తుందని యూనిట్ సభ్యులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. బుల్లి తెరపై స్టార్‌డం కనబర్చుతున్న సుధీర్ కి మంచి కథ పడటం లేదు. మంచి కంటెంట్‌తో సినిమా చేస్తే కచ్చితంగా వెండి తెరపై కూడా సుధీర్ సూపర్ హిట్ కొట్టి, స్టార్‌డం దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి. మరి గోట్ తో అయినా సుధీర్ కి ఆ స్టార్‌డం దక్కేనా, ఇప్పటి వరకు దక్కని ఆ కమర్షియల్ హిట్ దక్కేనా చూడాలి. హీరోగా సుధీర్ చేస్తున్న సినిమాలు నిరాశ పరుస్తుండటంతో, ఆయన కమెడియన్‌గా క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సినిమాలు చేయాలని కొందరు అంటున్నారు. కానీ సుధీర్ మాత్రం హీరోగానే సినిమాలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నాడు. గోట్ ఫలితంను బట్టి సుధీర్ ఫ్యూచర్ మూవీ ప్లాన్స్ ఉంటాయేమో చూడాలి.



మృణాల్ దీపావళి మెరుపులు విరుపులు



మృణాల్ అందమైన ఎక్స్ ప్రెషన్స్ కి తగ్గ డిజైనర్ లుక్ ఇది. అధునాతన శైలికి రాయల్ అలగెన్స్ జోడిస్తే ఎంత బావుంటుందో ఈ ఫోటోషూట్ చెప్పకనే చెబుతోంది. బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ తనదైన అభినయంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి మృణాల్ ఠాకూర్, తాజాగా సోషల్ మీడియాలో పంచుకున్న -దివాళీ ఎడిషన్- ఫొటోషూట్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. దీపావళి సందర్భంగా ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఈ ఫొటోలలో మృణాల్ నలుపు రంగు శారీ ధరించి రాయల్ అండ్ క్లాసీ లుక్‌తో కనిపించారు. క్లాసిక్ శైలికి ఆధునిక స్పర్శను జోడిస్తూ ఆమె ఇచ్చిన స్టిల్స్ నెటిజన్లను ఎంతగానో అలరిస్తున్నాయి. ఈ రాయల్ అండ్ ఎలిగెంట్ లుక్ వెనుక ఒక పెద్ద స్టైలింగ్ టీమ్ పనిచేసింది. -ఇత్రు- బ్రాండ్‌కు చెందిన నల్లటి డిజైనర్ శారీలో మృణాల్ మెరిసిపోగా.. ఈ లుక్‌ను అంజలి-స్నేహల్ అత్యంత ఆకర్షణీయంగా స్టైల్ చేశారు. దానికి తగినట్లుగా -బెస్పోక్ ఓజెల్స్- హ్యాండ్‌బ్యాగ్, -అపరాజిత తూర్- ఫుట్‌వేర్‌ను మ్యాచ్ చేశారు. మేకప్ ఆర్టిస్ట్ మిస్ బ్లెండర్, హెయిర్ స్టైలిస్ట్ దీపాలి దేవకర్ , శారీ డిజైనర్ శిల్పా ఈ బ్యూటీని దేవకన్యలా తీర్చిదిద్దగా, విధి గోధా తన కెమెరాతో ఈ అందమైన ఫోటోలను బంధించారు. సాధారణంగా పండుగల సమయాల్లో ఎరుపు, పసుపు వంటి సాంప్రదాయ రంగులను ఎంచుకుంటారు.. కానీ మృణాల్ మాత్రం నలుపు రంగు శారీని ఎంచుకుని సరికొత్త ట్రెండ్ క్రియేట్ చేశారు. మృణాల్ అందమైన ఎక్స్ ప్రెషన్స్ కి తగ్గ డిజైనర్ లుక్ ఇది. అధునాతన శైలికి రాయల్ అలగెన్స్ జోడిస్తే ఎంత బావుంటుందో ఈ ఫోటోషూట్ చెప్పకనే చెబుతోంది. ఈ ఫోటోలకు ఇంటర్నెట్ లో స్పందన అద్భుతం. శోభిత ధూళిపాళ, ప్రగ్యా వంటి తోటి నటీమణులు ఈ లుక్‌పై ప్రశంసలు కురిపించగా.. నెటిజన్లు --బ్లాక్ శారీలో మృణాల్ దేవతలా ఉందంటూ-- కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. సీతా రామం, హాయ్ నాన్న సహా పలు చిత్రాల్లో అద్భుత నటనాభినయంతో కట్టి పడేసిన మృణాల్ మరిన్ని తెలుగు చిత్రాల్లో నటించాలని అభిమానులు కోరుకుంటున్నారు. ప్రస్తుతం ఈ బ్యూటీ సినిమాలు, వెబ్ సిరీస్ లతో మెప్పించేందుకు తన వంతు ప్రయత్నాల్లో ఉంది.నటి మృణాల్ ఠాకూర్ 2026 సంవత్సరంలో వరుస సినిమాలతో థియేటర్లు- ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లలో సందడి చేస్తున్నారు. ఈ ఏడాది డేవిడ్ ధావన్ దర్శకత్వంలో వరుణ్ ధావన్- పూజా హెగ్డేలతో కలిసి నటించిన రొమాంటిక్ కామెడీ చిత్రం -హై జవానీ తో ఇష్క్ హోనా హై- థియేటర్లలోకి వచ్చి అలరించింది. అలాగే అడివి శేష్ కాంబినేషన్‌లో తెరకెక్కిన ద్విభాషా చిత్రం -డెకాయిట్: ఏ లవ్ స్టోరీ- లోనూ, రొమాంటిక్ డ్రామా -దో దివానే షెహర్ మే- లోనూ కీలక పాత్రలు పోషించారు. వీటికి తోడు హుమా ఖురేషీతో కలిసి నటించిన మోస్ట్ అవేటెడ్ క్రైమ్ డ్రామా మూవీ -పూజా మేరీ జాన్- 2026 అక్టోబరులో జీ5లో నేరుగా విడుదలై మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం ఆమె కొన్ని నూతన తెలుగు, హిందీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. అల్లు అర్జున్ రాకాలోను మృణాల్ నటిస్తోందని గుసగుసలు వినిపించాయి.

'వారణాసి'లో ఇదొక్కటే బాలన్స్..

అది కూడా మహేష్ తోనే!

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా గ్లోబల్ దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళి కలయికలో చేస్తున్న భారీ చిత్రం 'వారణాసి' కోసం అందరికీ తెలిసిందే. ఎనలేని హైప్ ఉన్న ఈ చిత్రం ఎప్పుడెప్పుడు వస్తుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఈ సినిమా షూట్ కేవలం 10 రోజులు మాత్రమే బాకీ ఉన్నట్టు మొన్నామధ్య జక్కన్న రివీల్ చేశారు. సినిమా వార్తలు ఇది కూడా పూర్తి చేస్తే సినిమా ముగిసినట్టే. అయితే అసలు ఈ 10 రోజుల షూట్ ఏంటి? అనేది ఇప్పుడు రివీల్ అయ్యింది. మేకర్స్ ఈ 10 రోజుల షూట్ లో సూపర్ స్టార్ మహేష్ బాబు తాలూకా ఎంట్రీ సీక్వెన్స్ ని తెరకెక్కించనున్నారని తెలుస్తుంది. మరి రాజమౌళి సినిమాలో హీరో ఎంట్రీ సీక్వెన్స్ అంటే మామూలు లెవెల్లో ఉండదు.ఇక ఈసారి మహేష్ లాంటి బిగ్ స్టార్ కి ఎలాంటి సీక్వెన్ స్ని డిజైన్ చేసారో చూడాలి. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. అలాగే వచ్చే ఏడాది ఏప్రిల్ 7న సినిమా విడుదల కానుంది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY DHEEKONDA SHIVAKRISHNA, PRINTER TELUKALA BHASKAR REDDY, PRINTED AT RAINBOW OFFSET PRINTERS, 6-8-142, SAGARA VEEDHI CHOWRASTHA, HANUMAKONDA, WARANGAL, TELANGANA-506001. PUBLISHED AT: H.NO: 7-37, ZAFFERGADH ROAD, WARDHANNAPET, WARANGAL, TELANGANA- 506313.
EDITOR: DHEEKONDA SHIVAKRISHNA. PRGI NO: TGTEL/25/A0438, CELL: 9700950084, 9948206302, email: startrinethram28@gmail.com